

## నేటి నుంచి ప్రయోగాత్మకంగా...

### టిటిడి భక్తులకు ముఖ ఆధారిత గుర్తింపు

**ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో**

తిరుమల శ్రీవారి సర్వదర్శనం, లడ్డూప్రసాదం, గదుల కేటాయింపు, రీఫండ్ చెల్లింపు అంశాల్లో మరింత పారదర్శకత పెంచేందుకు వీలుగా బుధవారం నుంచి తిరుమలలో ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీని టీటీడీ ప్రయోగాత్మకంగా అమలు చేయనుంది. రెండవ వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుండి టోకెన్లు లేకుండా సర్వదర్శనానికి వెళ్ళే భక్తులకూ ఈ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి లడ్డూలు జారీ చేస్తారు. ఈవిధానం వల్ల దళారుల బెడద అరికట్టడానికి మరింత అవకాశం లభిస్తుందని టిటిడి భావిస్తోంది.

తిరుపతి ప్రజలను వేధించొద్దు..!

# '22ఎ' కక్షపూరితం

- రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తల ఉద్ఘాటన
- నేడు కలెక్టర్‌కు వినతి ఇవ్వనున్న అఖిలపక్షం నేతలు
- భూముల పరిరక్షణ వేదిక కన్వీనర్‌గా సాకం సుధాకర్
- టిడిపి, వైసిపిల పోటాపోటీ నిరసనలు

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్**

**'సెక్షన్ 22ఎ తీసుకొచ్చి తిరుపతి ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం వేధిస్తోంది' అని అఖిలపక్షం, ప్రజాసంఘాల నేతలు ఉద్ఘాటించారు. ఇది కక్షపూరిత చర్యని, గతంలోనూ 781 జీవో తీసుకొచ్చిన సందర్భంగా పోరాటాలతో తిప్పికొట్టామని గుర్తుచేశారు. భూముల పరిరక్షణ వేదిక కన్వీనర్ సాకం సుధాకర్, కోకన్వీనర్ రాధాకృష్ణ ఆధ్వర్యంలో కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డిని బుధవారం కలిసి వినతిపత్రం ఇవ్వాలని నేతలు నిర్ణయించారు. '22ఎ'ను వెనక్కి తీసుకునేంత వరకూ పోరాడతామని హెచ్చరించారు.**

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు

తిరుపతి రామతులసి కల్యాణ మండపంలో వివిధ రాజకీయ పక్షాలతో మంగళవారం రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం నగర కార్యదర్శి టి,.సుబ్రమణ్యం అధ్యక్షత వహించారు. టిడిపి రాష్ట్రనేత, మాజీ ఎంఎల్‌సి బత్యాల చెంగల్రాయులు, సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు, నాయకులు కందారపు మురళి, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, రాధాక్రిష్ణ, రిపబ్లికన్ పార్టీ దక్షిణ భారత అధ్యక్షులు పూతలపట్టు అంజయ్య, సిపిఐఎంఎల్ జిల్లా కార్యదర్శి ఆర్.హరికృష్ణ, పి.వెంకటరత్నం, ఆప్ జిల్లా అధ్యక్షులు నాగేష్, కాంగ్రెస్ డిఎంసి భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. గతంలో 781 జీవో పేరుతో ప్రభుత్వం వేధింపులకు పాల్పడినపుడు స్థానిక శాసనసభ్యులు భూమన కరుణాకర్‌రెడ్డితో పాటు వైసిపి నాయకులు ఉద్యమాలలో పాల్గొన్నారని, ఇపుడు అదే తరహాలో ప్రజలపై అంతకంటే దారుణంగా వేధింపులకు పాల్పడటం సమంజసం కాదన్నారు. ఎంఎల్‌ఎ భూమన కరుణాకర్‌రెడ్డి తాను అండగా ఉంటానని, భయం లేదని ప్రజలకు చెబుతున్నారని, ఈ కుట్రలను ఎందుకు అడ్డుకోలేక పోయారని ప్రశ్నించారు. వైసిపి ప్రజా ప్రతినిధులకు తెలియకుండానే టిటిడి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిందా అని ప్రశ్నించారు. సమస్య పరిష్కారం అయ్యేవరకూ పోరాటం కొనసాగుతుందని వక్తలు హెచ్చరించారు. ప్రాణం లేని ఊరికి పుట్టినరోజు పండుగలు జరిపే పెద్ద మనుష్యులు, ప్రాణం ఉన్న మనుష్యులను వేధించుకు తింటున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి.బాలసుబ్రమణ్యం, ఆర్.లక్ష్మి, వేణుగోపాల్, మునిరాజ, బుజ్జి, ఎన్‌డి రవి, వెంకయ్య పాల్గొన్నారు.

సాకం సుధాకర్

రాధాక్రిష్ణ



### 22ఎ ప్రతులు దగ్ధం : టిడిపి

వైసిపి ప్రభుత్వం పేదలను ఇబ్బందులకు గురిచేస్తుందని, అందుకు నిదర్శనం 22ఎ జీవోనని టిడిపి మాజీ ఎంఎల్‌ఎ ఎం.సుగుణమ్మ మండిపడ్డారు. బాలాజి రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదుట 22ఎ ప్రతులను దహనం చేశారు. తిరుపతి ఎంఎల్‌ఎకు తెలియకుండా ఇలాంటి జీవోలు వచ్చే సమస్యే లేదన్నారు. అధికార పార్టీకి ఎన్నికల్లో డబ్బుల కోసం ఇలాంటి పనులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో చిన్నబాబు, మహేష్‌యాదవ్, ఆర్‌సి మునిక్రిష్ణ, సురా సుధాకర్‌రెడ్డి, పుష్పావతి, రజనీకాంత్‌నాయుడు, మహబూబ్‌బాష, ఉట్ల సురేంద్రనాయుడు పాల్గొన్నారు.

### టిటిడి పొరబాటును సరిదిద్దుతుంది : ఎంఎల్‌ఎ

22ఎ సంబంధించి జరిగిన పొరబాటును టిటిడి సరిదిద్దే ప్రక్రియ చేపట్టిందని ఎంఎల్‌ఎ భూమన కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఒక లేఖను జెఇఒ ద్వారా ఎండోమెంట్ కమిషనర్‌కు పంపించడం జరిగిందని తెలిపారు. పరిష్కారం వేగవంతంగా జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్లకు సంబంధించి ఎటువంటి ఇబ్బందీ లేకుండా చేసే బాధ్యత తనదని పేర్కొన్నారు.

### నారా లోకేష్ దిష్టిబొమ్మ దహనం

తిరుపతి పట్టణంలో రిజిస్ట్రేషన్లు నిలుపుదల గురించి ప్రజలను తప్పుదారి పట్టించేలా తప్పుడు సంకేతాలు పంపుతూ స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం టిడిపి ప్రయత్నాలు చేస్తోందని ఆరోపిస్తూ తుడా సర్కిల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నారా లోకేష్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్పొరేటర్ ఎస్‌కె బాబు మాట్లాడుతూ 22ఎ జీవో గురించి టిడిపి ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందన్నారు. తిరుపతి ఎంఎల్‌ఎ భూమన కరుణాకర్‌రెడ్డి ఈ విషయమై టిటిడితో, ప్రభుత్వంతో చర్చించారని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారని గుర్తు చేశారు. జీవోకి, సెక్షన్‌కు తేడా తెలియని నారా లోకేష్ విమర్శలు చేయడం హాస్యాస్పదమని, పప్పునాయుడు డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అమర్‌నాథ్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, నరేంద్ర, కోఆప్షన్ మెంబర్ ఖాదర్‌బాష తదితరులు పాల్గొన్నారు.

# అప్పు చేస్తేనే ఇళ్లు పూర్తి

## లబ్ధిదారుల సమస్యలు విన్న నారా లోకేష్
## ఎం.కొంగరవారిపల్లిలో ఇళ్లస్థలాలు పరిశీలన

**ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో**

వైసిపి ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లస్థలాల్లో ఇళ్లు నిర్మించుకునేందుకు కేంద్రం ఇచ్చే నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రెండు లక్షలివ్వాలని నారా లోకేష్ డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లు పూర్తవ్వాలంటే అప్పుచేస్తేనే సాధ్యమని లబ్ధిదారులు వాపోయారు. చంద్రగిరి నియోజకవర్గం ఎం.కొంగరవారిపల్లిలో వైసిపి ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లస్థలాలను టిడిపి యువనేత నారా లోకేష్ మంగళవారం పరిశీలించారు. మామండూరు విడిది కేంద్రం నుంచి బుధవారం యువగళం పాదయాత్ర ప్రారంభమయ్యింది. ఎం.కొంగరవారిపల్లిలో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నారు. ఇళ్లస్థలాలు పొందిన వారిలో ఎక్కువమంది తమ గ్రామంతో సంబంధం లేనివాళ్లే ఉన్నారని, ఎక్కువమంది వైసిపి కార్యకర్తలు, నాయకులకే కేటాయించారని లబ్ధిదారులు తెలిపారు. తొలుత ఇళ్లు కట్టించి ఇస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇపుడే లబ్ధిదారులే కట్టుకోవాలని చెబుతోందని, ఒక్క ఇల్లు కూడా ఇప్పటివరకూ పూర్తి కాలేదన్నారు. స్థలాలిచ్చిన ప్రాంతంలో కనీస మౌలిక సదుపాయాలు లేవని, ఇంటి నిర్మాణానికి అవసరమైన నీటిని ట్యాంకర్లతో కొనుక్కోవాల్సి వస్తుందన్నారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం మూడు విడతలుగా ఇచ్చే 1.8 లక్షలు ఏ మూలకూ సరిపోవడం లేదన్నారు. ఇసుక, సిమెంట్, ఐరన్, కూలిరేట్లు అన్నీ పెరిగిపోయాయన్నారు. ఇప్పటి ధరల ప్రకారం ఇల్లు నిర్మించుకోవాలంటే కనీసం ఐదు లక్షల నుంచిఏడు లక్షలు అవసరం అవుతుందన్నారు. అప్పు చేయందే ఇల్లు పూర్తయ్యే పరిస్థితి లేదన్నారు. శానంబట్లలో ఎకరాకు కోటి రూపాయలు ఇచ్చారని, ఇక్కడి రైతులకు ఎకరాకు 23 లక్షలే ఇచ్చారన్నారు. నారా లోకేష్ స్పందిస్తూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వమే ఫేక్ ప్రభుత్వమని, వేదికపై చెప్పే మాటలకు చేసే పనులకు పొంతనే ఉండదన్నారు. మాటలు కోటలు దాటుతాయి తప్ప పనులు గడప కూడా దాటవన్నారు. 30 లక్షల ఇళ్లు కడతామని చెప్పి మూడున్నరేళ్లలో ఆయన కట్టింది ఐదు ఇళ్లు మాత్రమేనన్నారు. ఆవాసయోగ్యం కాని ఇళ్లస్థలాలిచ్చి రాష్ట్రవ్యాపంగా ఏడు వేల కోట్లు దోచుకున్నారన్నారు. చదును పేరుతో వేల కోట్లు దండుకున్నారని విమర్శించారు. కేంద్రం ఇచ్చే లక్షా 80వేలు మినహా జగన్మోహన్‌రెడ్డి లబ్ధిదారులకు ఏమీ ఇవ్వడం లేదన్నారు. పునాదులకే లక్షన్నర ఖర్చువుతుందని, ఇల్లు ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. టిడిపి హయాంలో కేంద్రం ఇచ్చిన డబ్బుతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తరపున లక్ష రూపాయలు అదనపు సాయం అందించామన్నారు. జగన్మోహన్‌రెడ్డి నవరత్నాల పేరుతో ఇచ్చిన హామీలన్నీ నవమోసాలని తెలిపోయిందన్నారు. పేదల ఇళ్లకు ప్రస్తుత ధరల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కనీసం రెండు లక్షల రూపాయలు అదనపు సాయం అందించాలన్నారు. ఇల్లు నిర్మించుకోలేని పేదలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వమే నాణ్యమైన ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. మామండూరు విడిది కేంద్రం వద్ద రజకులతోనూ ముఖాముఖి నిర్వహించారు. నడింపల్లి గ్రామస్తులతో మాటామంతీ అడిగి తెలుసుకున్నారు. కాశిపెంట్లలో భోజన విరామం ప్రకటించారు. కాశిపెంట్ల, కల్రోడ్‌పల్లి, పనబాకం గ్రామస్తులతో భేటీ అయ్యారు. గాదంకి టోల్‌గేటు వద్ద విడిది కేంద్రంలో బుధవారం రాత్రి బస చేయనున్నారు.

# ప్రతి పనిలో మానవీయ కోణం ఉండాలి

## 'ఏక్ భారత్ శ్రేష్టభారత్'లో కలెక్టర్

**ప్రజాశక్తి - క్యాంపస్**

'భిన్నత్వంలో ఏకత్వం మన దేశ ప్రత్యేకతని, ఆంధ్రప్రదేశ్ విభిన్న మాండలిక భాషల సంస్కృతి సంప్రదాయాల సమ్మేళనమని, ఏక్ భారత్ శ్రేష్టభారత్ కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందని, తిరుపతి ఐఐటి యువసంగం సహకారం ఎంతో అభినందించదగినదని' కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఏర్పేడు ఐఐటిలో ఏక్‌భారత్‌శ్రేష్ట్ భారత్‌లో భాగంగా అరుణాచల్‌ప్రదేశ్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతికి ఫిబ్రవరి 24 నుంచి మార్చి 1 వరకు క్షేత్రస్థాయి పర్యటనకు విచ్చేసిన 28 మంది ఉన్నతస్థాయి విద్యార్థుల బృందం, అధ్యాపకులతో ముఖాముఖిలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విభిన్న రంగాలలో సుస్థిర అభివృద్ధి సాధించే దిశలో ఉపయోగపడే అంశాలను అమలు చేసి ఆ ప్రాంత ప్రజల సమాజ అభివృద్ధికి దోహదం చేసే గొప్ప ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం చేపట్టిందన్నారు. శ్రీసిటీ ఒక్క పారిశ్రామికవాడలోనే 28 దేశాలకు చెందిన 200 పరిశ్రమలు పైగా ఉన్నాయని, రేణిగుంట విమానాశ్రయం సమీపంలో రెండు ఎలక్ట్రానిక్ మ్యానిఫ్యాక్చరింగ్ క్లస్టర్లు ఉన్నాయన్నారు. జాతీయ సమైక్యత విద్యతోనే సాధ్యమన్నారు. మనం చేసే పనిలో మానవత్వం, మానవీయకోణం తప్ప ఉండాలని, అపుడే మనకు ఆత్మ సంతృప్తి కలుగుతుందన్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందని, భారతదేశానికి యువతనే వెన్నెమొకని అన్నారు. క్షేత్రస్థాయి అనుభవాలను, పరిశీలనలను, సలహాలను ప్రాజెక్టు రూపంలో ప్రభుత్వానికి అందజేసి పేదల అభ్యున్నతికి ఉపయోగపడేలా, ఒక దిక్సూచిలా ఉండాలని, అపుడే ఈ కార్యక్రమానికి సాఫల్యత చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఐటి సంచాలకులు సత్యనారాయణ పాల్గొన్నారు.

# సైబర్ బాధితునికి సొమ్ము అందజేత : ఎస్‌పి

**ప్రజాశక్తి - తిరుపతి సిటి**

సైబర్ నేరగాళ్లచేత మోసపోయిన వ్యక్తికి పోగొట్టుకున్న సొమ్మును తిరిగి అందజేసినట్లు ఎస్‌పి పరమేశ్వర్‌రెడ్డి చెప్పారు. సైబర్ నేరాల బారిన పడినవారు వెంటనే పోలీసులను ఆశ్రయించాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 20న కాంచన్ అనే వ్యక్తికి గుర్తు తెలియని వ్యక్తి నుంచి 'మీకు ఉద్యోగం వచ్చిందని, కావాల్సిన ఫార్మాలిటీస్ పూర్తిచేసి మాకు పంపితే మీకు ఉద్యోగం వస్తుంది' అని నమ్మబలికి మొదటగా 70వేల రూపాయలను సంస్థలకు డిపాజిట్ చేయాలని సైబర్‌నేరగాళ్లు కోరారు. సైబర్ మోసమని తెలియని అతను 70వేలు అకౌంట్‌కు పంపాడు. డబ్బు అందుకున్న వ్యక్తి ఫోన్ స్విచ్ఛాఫ్ అవడంతో అనుమానం వచ్చి సైబర్ క్రైం ల్యాబ్‌కు ఫిర్యాదు చేశాడు. క్రైం ఇన్‌స్పెక్టర్ ఒ.రామచంద్రారెడ్డి సంబంధిత బ్యాంక్ అధికారులతో మాట్లాడి అనుమానిత వ్యక్తి అకౌంట్‌ను హోల్డ్ చేసి బాధితుడు పోగొట్టుకున్న సొమ్మును పూర్తిగా బ్యాంక్ ద్వారా 28వ తేదీ అకౌంట్‌లో జమ చేశారు. సైబర్ బాధితులు 1930 నంబర్‌కు ఫిర్యాదు చేస్తే వెంటనే పట్టుకోడానికి అవకాశం ఉంటుందని ఎస్‌పి తెలిపారు.

## స్కిట్ ఇంజినీరింగ్ కళాశాలలో...

# స్ట్రాంగ్ రూమ్, బ్యాలెట్ బాక్సులు పరిశీలన

**ప్రజాశక్తి-తిరుపతి టౌన్**

ఎంఎల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్ల, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు నిబంధనల మేరకు ఉండాలని మరోమారు సరిచూసుకోవాలని కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం శ్రీకాళహస్తి, స్కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి డివిజన్ లోని 17 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలకు గాను 51 బ్యాలెట్ బాక్సులు 8 ఉపాధ్యాయ పోలింగ్ స్టేషన్లకు గాను 16 బ్యాలెట్ బాక్సులు వెరసి మొత్తం 67 బ్యాలెట్ బాక్సులు, రిజర్వులో 40 అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఏ ఈ ఆర్ ఓ శ్రీకాళహస్తి జరీన, మునిసిపల్ కమిషనర్ బాలాజీ నాయక్, ఎంపిడిఓ ప్రేమ్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

యూనివర్సిటీలో...

అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి ప్రచారం

# పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలి

**ప్రజాశక్తి - క్యాంపస్**

తూర్పు రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు బాబు రెడ్డి, మీగడ వెంకటేశ్వరరెడ్డి విజయం కోసం వెటర్నరీ యూనివర్సిటీ, అగ్రికల్చర్ కళాశాల, ఎస్వీయూ క్యాంపస్, ప్రైవేట్ విద్యా సంస్థలలో విస్తత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సిలు విఠపు బాలసుబ్రమణ్యం, షేక్ షాబ్జీ విస్తత ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ విధానాల వల్ల ఉద్యోగుల ఇబ్బందులను వివరించారు. గత మూడు పర్యాయాలు తూర్పు రాయలసీమ ప్రాంతం నుంచి పిడిఎఫ్ అభ్యర్థులను ఆదరించారని, అందుకు తగినట్లుగానే శాసనమండలిలో రెగ్యులర్, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులపైన స్పందించి బాధ్యతాయుతంగా పనిచేశామన్నారు. నేడు విద్యారంగం పూర్తిగా సంక్షోభంలో నెట్టేయబడిందని, ఈ సంక్షోభాలను అధిగమించడానికి ప్రశ్నించే గొంతుకలు పిడిఎఫ్ అభ్యర్థులను బలపరచాలని అధ్యాపకులను, పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్. జయచంద్ర, కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారి నాగ వెంకటేష్, చిన్న బాబు, శేఖర్ బాబు పాల్గొన్నారు.

### యూనివర్సిటీల్లో ఎంఎల్‌సిల ప్రచారం

**కోటలో..** ఉపాధ్యాయులు, ఉద్యోగుల జీతాలు సక్రమంగా చెల్లించకుండా ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని, జాప్యానికి కారణాలేమిటో ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. కోట ప్రాంతంలో పట్టభద్రులను కలిసి ప్రచారం నిర్వహించారు. యుటిఎఫ్ నాయకులు జనార్దన్, వేణుగోపాల్‌రెడ్డి, ఇంగిలాల మస్తానయ్య, రమణయ్య, హరనాథ్ పాల్గొన్నారు.

**నాయుడుపేటలో.. :** సచివాలయ ఉద్యోగులందర్కిఈ రెగ్యులర్ టైంస్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయుడుపేటలో విలేకరులతో మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులకు ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా పరీక్షల పేరుతో రెండేళ్ల సర్వీసు పూర్తి చేసినా రెగ్యులర్ టైంస్కేల్ ఇవ్వకపోవడం దారుణమన్నారు. ప్రొబేషనరీ కాలంలో రెండు ఇంక్రిమెంట్లనూ ఇవ్వలేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం తాను చిత్తశుద్ధితో పనిచేస్తానని చెప్పారు.

### తిరుమలలో 11 ప్రాంతాల్లో పాదరక్షల కౌంటర్లు : ఈవో

**తిరుమల :** శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులు సౌకర్యవంతంగా పాదరక్షలు భద్రపరుచుకునేందుకు వీలుగా ఏప్రిల్ రెండవ వారంలోపు 11 కౌంటర్లు సిద్ధం చేస్తామని టిటిడి ఈఓ ఏవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమలలోని తమ కార్యాలయంలో మంగళవారం అధికారులతో ఈఓ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్యకు పరిష్కారం చూపుతూ కౌంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు. కౌంటర్లు తాత్కాలికంగా విజిఓ ఆధ్వర్యంలో పనిచేస్తాయని, ఇందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు సులువుగా గుర్తించేందుకు వీలుగా ఈ కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కౌంటర్ల వద్ద అవసరమైన ఎల్ఇడి లైటింగ్, బ్రాడ్ కాస్టింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. కౌంటర్లలో పాదరక్షలు భద్రపరుచుకునేందుకు వినియోగించే సంచులను కొనుగోలు చేయాలని మార్కెటింగ్ విభాగం అధికారులను కోరారు. భక్తులకు సేవలు అందించేందుకు తగినంత మంది శ్రీవారి సేవకులను అందుబాటులో ఉంచాలని పిఆర్వోను ఆదేశించారు.

# 'జగనన్న ఇళ్ల' నిర్మాణాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా

**తిరుపతి టౌన్ :** నిర్మాణాలు జరుగుతున్న జగనన్న ఇళ్ళ స్థలల్లో నిరంతరం విద్యుత్ సరఫరా వుండేలా చూడాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి అన్నారు. రాష్ట్రంలో జగనన్న ఇళ్ల పథకంలో భాగంగా తిరుపతి అర్బన్ పరిధిలోని అర్హులైన పేదలకు కేటాయించిన జగనన్న ఇళ్ల స్థలాల్లో ఉగాది నాటికి అనుకున్న లక్ష్యం మేరకు గహాలను పూర్తి చేసి గహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. చంద్రగిరి మండలం ఎం.కొత్తపల్లి వద్ద నిర్మిస్తున్న గహాలను కమిషనర్ అనుపమ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గహప్రవేశాలకు వీలైనన్ని ఇళ్లను సిద్ధం చేయాలని కాంట్రాక్టర్లను సమన్వయం చేసుకొని పనులు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అనుపమ అంజలి వెంట మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది డిఈలు విజయ్ కుమార్ రెడ్డి, సంజీవ శర్మ, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, హౌసింగ్ డిఇ మోహన్ రావు, అమ్మెనిటీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్ డే..!

**ప్రజాశక్తి-పుత్తూరు టౌన్:** మహిళా టైలర్స్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో పుత్తూరు మున్సిపాలిటీ పరిధి కల్యాణపురం వద్ధాశ్రమంలో వద్ధులకు భోజనం, బట్టలు పంపిణీ చేశారు. మహిళ వెల్ఫేర్ టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు నాగరత్న మాట్లాడుతూ అసోసియేషన్ తరపున ఏటా సేవాకార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. వద్ధులకు చీరలు, భోజనం పంపిణీ చేశారు. కెనరా బ్యాంక్ మేనేజర్ జైసేల్, ఉపాధ్యక్షురాలు పుష్పలత, సెక్రటరీ భావన, కమిటీ సభ్యులు రజిని, శైలజ, ప్రియ, మమత, గాయత్రి, పవిత్ర, నిర్మల, తులసి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక విప్లవకారుడు భూమన

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** టీడీపీ స్థాపించి అనతి కాలంలోనే అధికార పీఠమెక్కిన నందమూరి తారక రామారావు తిరుపతికి చేసిన అభివృద్ధి చంద్రబాబుకు ఎలా వర్తిస్తుందని వైసిపి తిరుపతి జిల్లా యువజన అధ్యక్షులు ఆరే అజయ్ కుమార్ యాదవ్ ప్రశ్నించారు. మంగళవారం తిరుపతి ప్రెస్‌క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కమ్యూనిస్టు భావజాలంతో సమాజంలో సమానత్వాన్ని నిలపడానికి, సమాజాభివద్ధికి దిక్సూచిగా పనిచేస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిని విమర్శించడం లోకేష్ అమాయకత్వానికి నిదర్శనం అన్నారు. టీటీడీ ఛైర్మన్‌గా, తిరుపతి శాసనసభ్యులుగా భూమన కరుణాకర్ రెడ్డి సమాజాభివద్ధి కోసం అవసరమైన అన్ని కార్యక్రమాలను చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో దొడ్డారెడ్డి మునిశేఖర్ రెడ్డి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ ఇమ్రాన్ బాషా, వంశీ, దినేష్ సాయి పసుపులేటి సురేష్, అనిల్ పాల్గొన్నారు.

ఫోటో: మాట్లాడుతున్న అజయ్ కుమార్ యాదవ్.

## బీసీలను హీనంగా చూసిన చరిత్ర టీడీపీది

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** రాష్ట్రంలోని యాదవ సామాజిక వర్గానికి సముచిత న్యాయం చేసింది వైసీపీనేని.. బీసీలను హీనంగా చూసిన చరిత్ర టీడీపీదేనని తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ గుడి ఛైర్మన్ కట్టా గోపియాదవ్ అన్నారు. మంగళవారం తిరుపతిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి నియోజకవర్గ పరిధిలో యాదవ సామాజిక వర్గానికి చెందిన వారిని గుర్తించి వారికి క్రియాశీలకమైన పదవులను ఇచ్చి గౌరవించారన్నారు. అలాంటి వారిపై నారా లోకేష్ అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచిది కాదన్నారు. టౌన్ బ్యాంకు వైస్ ఛైర్మన్ వాసు యాదవ్, శివప్రసాద్ యాదవ్, చింతా రమేష్ యాదవ్, నితిన్ యాదవ్, అఖిల్ యాదవ్, వినోద్ యాదవ్, గౌతమ్ యాదవ్ పాల్గొన్నారు.

## తిరుమలలో ప్రమాణానికి లోకేష్ రావాలి

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** టిటిడి బోర్డు సభ్యుడిగా పదవి పొందడానికి తాను ఒక్క రూపాయి ఎవరికీ ఇవ్వలేదని, టిటిడి బోర్డు సభ్యత్వాలను అమ్ముకున్నారనే నిరాధార ఆరోపణలు చేసిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శ్రీవారి వద్ద ప్రమాణం చేయడానికి రావాలని టీటీడీ బోర్డు సభ్యులు పోగల అశోక్ కుమార్ సవాల్ విసిరారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డిపై ఉద్దేశపూర్వకంగా బురద చల్లే కార్యక్రమం చేస్తున్నారని, అందులో భాగంగానే యువగళం పేరుతో పాదయాత్ర చేస్తూ ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలను చేస్తున్నారని దుయ్యబట్టారు. టీటీడీ ఎప్పుడు కమర్షియల్ ఆలోచనలు చేయలేదని, తిరుమలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం, కొన్ని వీఐపీ గదుల ప్రాంతాలను గుర్తించి వాటికి మరమ్మతులు చేసి గదుల అద్దెను పెంచడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బండ్ల లక్ష్మీపతి, హరి చౌహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 3న గూడూరులో ఏఐటీయూసీ మహాసభ

**ప్రజాశక్తి-తిరుచానూరు:** గూడూరులో మార్చి 3వ తేదీన జరిగే ఏఐటీయూసీ మహాసభను వీధివిక్రయదారులందరూ పాల్గొని విజయవంతం చేయాలని చంద్రగిరి నియోజకవర్గ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సంబంధించిన గోడపత్రికలను తిరుచానూరులో ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు , ముద్దుకష్ణ, మురళి, జబ్బార్ , గణి, రాము, బాబు, నాగరాజు, రమణ, చిరంజీవి, బాషా పాల్గొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డికి సురుటుపల్లి ప్రసాదం

**ప్రజాశక్తి-నాగలాపురం:** సురుటుపల్లి శ్రీపల్లికొండేశ్వరస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ నేపథ్యంలో ఆలయ ఛైర్మన్ బాలాజీరెడ్డి, కార్యనిర్వహణాధికారి రామచంద్రారెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులతో మంగళవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తిరుపతిలోని ఆయన నివాసంలో కలిశారు. దేవస్థానం ప్రసాదాలను అందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

## తరగతుల నుంచి పంపడం అవాస్తవం

**ప్రజాశక్తి-కోట:** ఎన్.బి.కె.ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులను తరగతుల నుంచి బయటకు పంపడం అవాస్తమని కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. తరగతుల నుంచి విద్యార్థులను గెంటేశారని కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలు పూర్తిగా అవాస్తమన్నారు. మేనేజ్మెంట్ కోటాలో విద్యార్థులు బకాయిలు చెల్లించాలని వారికి, వారి తల్లిదండ్రులకు తెలియ జేస్తుంటామన్నారు. కార్యక్రమంలో కళాశాల విభాగాధిపతులు ఉన్నారు.

# విజ్ఞానం.. వికాసం..!

శ్రీకాళహస్తి

క్యాంపస్


గూడూరు

బుచ్చినాయుడుకండ్రిగలో..

పిచ్చాటూరు

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:** విజ్ఞానమే మానవ వికాసానికి మూలమని ప్రొఫెసర్ తులసి అన్నారు. పట్టణంలోని జయరామరావు వీధిలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జాతీయ సైన్స్ డేను ఘనంగా నిర్వహించారు.

**శ్రీకాళహస్తి రూరల్:** మండంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం సైన్సు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఈవో భువనేశ్వరి పరిశీలించారు.

తొట్టంబేడు: నెన్నలపాడు, గుండెలగుంట, ఎగువ సాంబయ్యపాలెం పాఠశాలల్లో మంగళవారం సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంఈవో భారతి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

**గూడూరు రూరల్:** విందూరు హైస్కూల్లో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు బహుమతులు అందించారు. వీఎస్ఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పాల్గొని మాట్లాడారు. పిల్లల్లో సజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్సు మేళా కార్యక్రమాలు దోహదపడుతాయన్నారు.

**చిన్నగొట్టిగల్లు**: భాకరాపేట గీతాంజలి స్కూల్‌లో జాతీయ సైన్స్ డే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ సైన్స్ నమూనాలు, ఫుడ్ స్టాల్స్ ను చక్కగా ప్రదర్శించారు.

**బుచ్చినాయుడుకండ్రిగ:** బుచ్చినాయుడుకండ్రిగ, కల్లివెట్టు ఉన్నత పాఠశాలల్లో మంగళవారం విద్యార్థులు సైన్సు ప్రదర్శనలు నిర్వహించారు. ఎంఈవో రవీంద్రనాథ్, ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

### ఘనంగా జాతీయ సైన్సు దినోత్సవం

**పాకాల:** మండలంలోని అన్ని పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి బాబ్జి పరిశీలించారు.

పుత్తూరు టౌన్: పుత్తూరు మండలంలోని రాచపాళెం, వేపగుంట, గొల్లపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మంగళవారం సైన్సు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

**పిచ్చాటూరు:** మండలంలోని ఆరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ పోటీలో విజయం సాధించిన విద్యార్థులకు ఎంఈవో హేమమాలిని బహుమతులు అందించారు.

**బాలాయపల్లి**: వెంగమాంబపురం, బాలాయపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం జరిగింది. మూడో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులు ప్రదర్శనలను ప్రదర్శించారు.

రేణిగుంట: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలతోపాటు మామండూరు కేశవరెడ్డి పాఠశాల, కరకంబాడిలోని అమర రాజా విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

**క్యాంపస్:** పద్మావతి జూనియర్ కళాశాలలో మంగళవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.భువనేశ్వరి ఆధ్వర్యంలో సైన్సు డే జరిగింది. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపకులు డా. టి. హేమలత, ఎన్.వరప్రసూన, కళాశాల సైన్స్ అధ్యాపకులు డా. జానకిరామి రెడ్డి, స్వర్ణ, ప్రసన్నలక్ష్మి, తులసి, భార్గవి మెంబర్ జయమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

- జీవకోనలోని విశ్వం హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వం విద్యా సంస్థల కరస్పాండెంట్ ఎన్.తులసి విశ్వనాథ్ విద్యార్థులకు బహుమతులు అందించారు.

**సత్యవేడు:** స్థానిక మాస్టర్ స్కూల్ ప్రాంగణంలో సైన్సు డే సందర్భంగా విద్యార్థులు తమ ప్రయోగాలను ప్రదర్శించారు. ఎస్సై పురుషోత్తం రెడ్డి, తహశీల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో బాలగణేష్, ఎంఈవో రవి, జడ్పీటీసీ విజయలక్ష్మి, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని పరిశీలించారు. విద్యార్థులకు బహుమతులు అందించారు. మాస్టర్ స్కూలు అధినేత చంద్రశేఖర్ రెడ్డి, కరస్పాండెంట్ శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**వెంకటగిరి:** వెంకటగిరిలోని శ్రీచైతన్య పాఠశాలలో మంగళవారం విద్యార్థులు తమ ప్రయోగాలను ప్రదర్శించారు. ప్రిన్సిపల్ ఆలూరు రాజేంద్రప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**తిరుపతి(మంగళం):** తిరుపతిలోని బైరాగిపట్టెడ శ్రీ చైతన్య ఐపీఎల్ బ్రాంచ్‌లో మంగళవారం ప్రిన్సిపల్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకున్నారు. సీఈవో డాక్టర్ జె సూర్య కుమార్ ప్రదర్శనలను తిలకించారు. ఏజీఎం సురేష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

**తిరుపతి(మంగళం):** శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలో తిరుపతి-కరకంబాడి మార్గంలోని శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా చేపట్టారు. ఐసర్ డైరెక్టర్ కెఎన్. గణేష్ పాల్గొని విద్యార్థులకు సైన్స్ విశిష్టతను వివరించారు. కళాశాల ఛైర్మన్ మన్నెం రామిరెడ్డి, సెక్రటరీ మన్నెం రామసుబ్బారెడ్డి, డైరెక్టర్ మన్నెం అరవింద్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ కె.జయచంద్ర పాల్గొన్నారు. అలాగే అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ సి.నాథమునిరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో మంగళవారం సైన్స్‌డే ఘనంగా నిర్వహించారు.కళాశాల విభాగిదిపతి మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సత్యవేడులో..


వెంకటగిరిలో..

శ్రీచైతన్య ఐపీఎల్‌లో..

## ఎస్సీ వర్గీకరణ చేసేంతవరకు పోరాటం

**ప్రజాశక్తి-పిచ్చాటూరు:** సత్యవేడు నుంచి మొదలు పెట్టిన సంగ్రామ పాదయాత్ర మంగళవారం మూడో రోజు పిచ్చాటూరు మండలానికి చేరుకొంది. పులిగుండ్రం, అడవికొడియంబేడు, కారూరు, ఓబులురాజుకండ్రిక, చెంచురాజుకండ్రిక, శివగిరి, సిద్ధిరాజుకండ్రిక తదితర గ్రామాల్లో గ్రామ చైతన్య సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్తూరు ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ నరేంద్రబాబు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని చెప్పి.. నేటికీ వర్గీకరణ చేయకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఎంఎస్పీ సత్యవేడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి సూరిపాక వాసుదేవరావు, నాయకులు చిన్నగోపి, ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు వేలూరు రాజేంద్ర, సత్యవేడు నియోజకవర్గ కన్వీనర్ చిన్న రాఘవయ్య, పిచ్చాటూరు మండల ఇన్‌ఛార్జి మురళీ, మండల కన్వీనర్ మనోహర్, వరదయ్యపాలెం కన్వీనర్ దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## బయోటెక్నాలజీలో నూతన పోకడలు అవశ్యం

**ప్రజాశక్తి-క్యాంపస్:** ప్రస్తుత ఆధునిక రంగంలో బయోటెక్నాలజీలో నూతన పోకడల ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎస్వీయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎమ్. శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమాన్ని ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించారు. మాట్లాడుతూ బయోటెక్నాలజీలో విస్తృతమైన పరిశోధనల అనుగుణంగా ప్రస్తుత తరంలో ఉన్న అడ్వాన్స్ టెక్నాలజీని వినియోగించి నూతన వంగడాలను, నూతన విత్తనాలను కను గొనేందుకు ఈ టెక్నాలజీని వినియోగించి విద్యార్థులు పరిశోధకులుగా ఎదగాలని సూచించారు. యోగి వేమన విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య అత్తిపల్లి రామ చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ఉష్ణోగ్రత స్థితిగతులు మార్పులను గురించి వివరించారు. సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కె.వి సరిత రెడ్డి , ఫార్మాసూటికల్ కాలేజ్ డీన్ ఆచార్య ఎస్‌డీఎస్ మూర్తి, హార్టికల్చర్ సైన్స్ మాజీ ఉపకులపతి ఆచార్య ఎస్ బి దండిన్, సదస్సు కన్వీనర్ ఆచార్య టి. విజయ, ఆచార్యులు, అకడమిక్ కన్సల్టెంట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్:** తిరుపతి జిల్లా యూ.టి.ఎఫ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. శ్రీకాళహస్తి రూరల్ నుంచి యూ.టి.ఎఫ్ తిరుపతి జిల్లా కార్యదర్శిగా మోహన్‌బాబు, ఆడిట్ కమిటీ మెంబర్‌గా శివకుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు అండగా ఉంటామని.. సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

## సమిష్టి కృషితోనే పిచ్చాటూరు అభివృద్ధి

**ప్రజాశక్తి- పిచ్చాటూరు:** మండలాభివృద్ధికి సహకరించాలని ఎంపీపీ రేఖా హరిశ్చంద్రారెడ్డి అన్నారు. పిచ్చాటూరు ఎంపీడీవో కార్యాలయ సభ ప్రాంగణం లో ఎమ్మెల్సీ కోడ్ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి అనుమతితో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశం లో జడ్పీటీసీ విష్ణుప్రియ, ఎంపీడీవో శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు పాల్గొని మాట్లాడారు. అధికారులు ప్రగతి నివేదిక చదివి వినిపించారు. ఎంఈవో హేమమాలిని మాట్లాడుతూ మండలంలో నాడు-నేడు రెండో విడత 18 పాఠశాలలకు రూ.4.61 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. పీఆర్ ఏఈ మణిబాబు, మండల కన్వీనర్ హరిశ్చంద్రారెడ్డి, వైఎస్ ఎంపీపీ విజయలక్ష్మీ , ఎంపీటీసీ రమేష్‌రాజు, రాగవమ్మ , బేబీ, సర్పంచులు రోస్‌రెడ్డి, భూపతి, శ్యామల, అయ్యప్ప, మండల స్థాయి అధికారులు వనిత, సుధాకర్, శోభారాణి, రాధా తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవికి మంత్రి రోజా పరామర్శ

**ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ :** పుత్తూరు మున్సిపాలిటీలోని 12వ వార్డు చిన్నబ్బనాయుడుకండ్రిగకి చెందిన వైసీపీ నాయకుడు చిరంజీవియాదవ్ తండ్రి సుబ్రమణ్యంమందడి ఇటీవల అనారోగ్యంతో మతిచెందాడు. మంగళవారం రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్.కె.రోజా గ్రామానికి చేరుకుని సుబ్రహ్మణ్యం మందడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ హరి, వైస్ ఛైర్మన్ జయప్రకాష్, శంకర్, సీనియర్ న్యాయవాది రవీంద్ర, అన్నాలోకనాథం, కౌన్సిలర్లు బాలాజీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బయోమెట్రిక్ పరికరాల పంపిణీ

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:** ఏర్పేడు మండల కేంద్రంలోని ముగ్గురు వాలంటీర్లకు పాడైన బయోమెట్రిక్ పరికరాల స్థానంలో నూతన పరికరాలను మంగళవారం పంపిణీ చేశారు. సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. పెన్షన్ల పంపిణీతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు బయోమెట్రిక్ అమలులో ఉన్నందున బయోమెట్రిక్ పరికరాలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. బుధవారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఉన్నందున గడపగడపకు ఉదయాన్నే నాలుగు గంటలకు పంపిణీ చేసేందుకు వాలంటీర్లు సిద్ధంగా ఉండాలని శివయ్య సూచించారు. మండల ఇన్‌ఛార్జి గున్నేరు కిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం వేగవంతంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## రాబోయే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్:** మండలంలోని కాపుగున్నేరి పంచాయతీ ఇసుకగుంట గ్రామంలో మంగళవారం మాజీ సర్పంచ్, జె.కె స్టీల్స్ అధినేత బొల్లినేని జగన్నాథం నాయుడు గ్రామ పెద్దలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని కాపుగున్నేరి పంచాయతీ ప్రజలు తనకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొల్లినేని జగన్నాథం నాయుడు అనుచరులు, కాపుగున్నేరి గ్రామపంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న బ్రహ్మకుమారీల ప్రదర్శన

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:** మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్థానిక సన్నిధి వీధి దూర్జటి కళా ప్రాంగణంలో సోమవారం రాత్రి నిర్వహించిన బ్రహ్మకుమారీల ప్రదర్శన ఆహూతులను ఆకట్టుకుంది. వైకుంఠంలో లక్ష్మీనారాయణ స్వామి దర్బార్, కైలాసంలో రుద్రాక్ష లింగానికి పార్వతి దేవి పూజ, రాధాకష్ణుడు, గోపికల అలంకార ప్రదర్శనలతో బ్రహ్మకుమారీలు సభికుల చేత చప్పట్లు కొట్టించారు. సుమారు 40 మంది బ్రహ్మకుమారి సమాజ్ సభ్యులు ప్రదర్శనలో పాల్గొన్నారు. అనంతరం బ్రహ్మకుమారి సమాజ్ శ్రీకాళహస్తి, పుత్తూరు డివిజన్ మేనేజర్ రమణిని ఆలయ పాలక మండలి ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులు ఘనంగా సత్కరించారు.

## చోరీ కేసులో ఏడుగురి అరెస్టు

### 360 కిలోల రాగి తీగలు స్వాధీనం

**ప్రజాశక్తి-తడ:** చోరీ కేసులో ఏడుగురిని అరెస్టు చేసి వారి నుంచి 360 కిలోల రాగిని తడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాయుడుపేట డీఎస్పీ రాజగోపాలరెడ్డి కథనం మేరకు.. తడ జాతీయ రహదారిపై పెద్దపన్నంగాడు చెక్‌పోస్టు వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ వ్యాన్‌లో 360 కేజీల కాపర్ వైర్‌ను చోరీ చేసి కారులో తీసుకెళుతుండగా వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. చిత్తూరుకు చెందిన లక్ష్మణన్, రామన్, తమిళనాడులోని వేలూరు ప్రాంతానికి చెందిన జగన్, చిత్తూరు సంతపేటకు చెందిన ఆనందరాజ్, తమిళనాడులోని పదుచ్చేరికి చెందిన చితిరై సెల్వన్, ఉరపాక్కం చెందిన శివరఘుబాలన్, మాడంబాక్కానికి చెందిన విజయ్‌కుమార్ చోరీలు చేస్తూ విలాసాలకు అలవాటు పడ్డారు. ఈక్రమంలో ముద్దాయిలు రాగి తీగలను తీసుకెళ్తూ పోలీసులకు పట్టుబడ్డారు. కేసులో ప్రతిభ కనబరిచిన సూళ్లూరుపేట సీఐ వెంకటేశ్వరరెడ్డి, ఎస్సై శేఖర్, తడ ఎస్సై శ్రీనివాసరెడ్డి, తడ పోలీసు సిబ్బంది సుబ్రమణ్యం, వెంకటేశ్వర్లు, అశోక్ కుమార్, సుహేల్, విజయ్ కుమార్ , చంద్రలను నాయుడుపేట డీఎస్పీ అభినందించారు.

## పకడ్బందీగా ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు

**ప్రజాశక్తి-సత్యవేడు:** త్వరలో జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించనున్నట్లు సీఐ శివకుమార్ రెడ్డి తెలిపారు. సత్యవేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం ఆయనతో పాటు ఎస్సై పురుషోత్తం రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, అయా పార్టీల తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండా ధైర్యంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మునిరాజా పాల్గొన్నారు.

## గ్యాస్ గోదాము దాడిపై డీఎస్పీ విచారణ

**ప్రజాశక్తి-ఓజిలి:** మండల కేంద్రంలోని ఆర్ఆర్ హెచ్‌పీ గ్యాస్ గోదాముపై సోమవారం రాత్రి కొంతమంది దాడికి పాల్పడిన సంఘటనపై నాయుడుపేట డీఎస్పీ రాజగోపాల్ రెడ్డి మంగళవారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ గోదాముపై దాడి చేసిన వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే కొంతమందిని అదుపులో తీసుకొని విచారణ చేపట్టి కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు. ప్రశాంతంగా ఉన్న ఓజిలి గ్రామంలో అల్లర్లు సష్టిస్తే ఉపేక్షించేది లేదని రౌడీ మూకలను హెచ్చరించారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఓజిలి గ్రామంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలని నాయుడుపేట రూరల్ సీఐ సోమయ్య, ఎస్సై ఆదిలక్ష్మిని ఆదేశించారు.

## మోహిత్‌రెడ్డిని కలిసిన ఓబుళ్ రెడ్డి

**ప్రజాశక్తి-క్యాంపస్:** తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని వైయస్సార్ విద్యార్థి సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడు ఓబుళ్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. తుమ్మలగుంటలోని ఎంపీపీ చెవిరెడ్డి నివాసంలో మంగళవారం కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా ఓబుళ్‌రెడ్డి మాట్లాడుతూ తనను వైయస్సార్ విద్యార్థి సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా నియామకానికి తోడ్పడిన ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. మణికంఠ, అశోక్ రెడ్డి, ప్రశాంత్, వంశీ రెడ్డి, సెంథిల్ కుమార్, బాషా, నర్సింహులు, దినేష్, తాహిర్, భార్గవ్, ప్రేమ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చేగు ప్రశాంత్‌గుప్తకు ఘన సన్మానం

**ప్రజాశక్తి - క్యాంపస్:** వైసీపీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా ఎన్నికైన చేగు ప్రశాంత్ గుప్తని ఎస్వీ యూనివర్సిటీ ఉద్యోగులు, నేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్వీయు వైసీపీ ఉద్యోగుల సంఘం నేత డాక్టర్ మడితాటి ప్రహల్లాద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను పేద, మధ్యతరగతి ప్రజలకు సంపూర్ణంగా అందేలా వాలంటరీల ద్వారా, గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా పరిపాలన సాగిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో నేతలు ఆదినారాయణ రెడ్డి, గురుమూర్తి రెడ్డి, వెంకటేష్ రెడ్డి, ప్రసాద్, ఉదయ్ చౌదరి, రాజు, ముని, తదితరులు పాల్గొన్నారు.

## వేదవ్యాస కళాశాల విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి-పుత్తూరు టౌన్:** ఎస్వీ యూనివర్సిటీ విడుదల చేసిన నాలుగో సెమిస్టర్ డిగ్రీ ఫలితాలలో వేదవ్యాస డిగ్రీ కాలేజీ విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో అత్యున్నత మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ యన్.అనిల్ కుమార్ తెలియజేశారు. విద్యార్థులు లావణ్య, కరిష్మ, సోనియా, షిరునిషా, చామండేశ్వరి, హరిక, గాయత్రి, హర్షిత, సుమశ్రీ, గాయత్రి, కిర్తి విశేష ప్రతిభ చూపారు. 76 మంది డిస్టింక్షన్ మార్కులు సాధించారు. అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ సి.బాలసరస్వతి , డైరెక్టర్ యం.వేదవ్యాస్, కళాశాల అధ్యాపకులు అభినందించారు.